# రిస్టువాచీ

యల్లంరాజు సుందర కేశవరావు

ఎట్లాగైనాసరే! ఆ రిస్టువాచీ కొనుక్కొనే అదృష్టం పట్టేటట్టు చేస్తే ఆంజనేయ స్వామికి అయిదు కొబ్బరికాయలు, పావలావి, కొడతానని మనస్ఫూర్తిగా మొక్కుకున్నాడు మురళీకృష్ణ. నిజంగా అతను అట్లా మొక్కుకోటం సబబుగానే వుంది. ఎంత అందమయినవాచీ! తన చేతికి చక్కగా అతికినట్టు సరిపోయింది. ఎంతో అందంగా చంద్రబింబంలాంటి మొహమేసుకుని, పల్చగా నాజూగ్గా వున్న ఆ రిష్టువాచిని చూసీ చూడగానే ప్రాణా లొదిలేసినంత పని చేసేడు. తియ్యని మామిడిపండు రసం గొంతుకలో చిక్కుకుని వుక్కిరిబిక్కిరయి నట్టయింది. అసలు తన కొక వాచీ అవసర మని దాన్ని చూసినప్పుడేగాని తట్టలేదు. కానీ...ప్రస్తుత పరిస్థితుల్లో అమితంగా విచారించవలసిన విషయం ... అతని దగ్గర, మధ్యాహ్నం కాఫీ తాగడంతో చిల్లిగవ్వ కూడ లేకుండా పోయింది. మరి యెట్లా కొనడం? ఒకటి రెండు రూపాయలయితే, జీతం రాగానే యిస్తానంటే యెక్కడైనా పుట్టించవచ్చుగాని, వొక్క మాటుగా వంద రూపాయ లిప్పిచ్చే మహాత్ము డెవరండీ? వా డెవడో యిప్పుడు వాచీ యిచ్చేసి రెండు మూడు నెలలాగి డబ్బు పుచ్చుకు పోకూడదూ? ఏడిసినట్టే వుంది. ఇప్పుడు డబ్బే అవసరం లేకుంటే అంత అందమయిన వాచీ అమ్మడానికి వాడికేమైనా వెర్రెత్తిందా! మరి కెట్లా డబ్బు సంపాయించటం? వెంటనే డబ్బు సంపాయించ టానికి వున్న మార్గాలన్నీ వొకటి తరువాత వొకటి మనఃపథంలో మెరిసాయి. కిళ్ళీ కొట్టు పెడితే? అప్పడాలొత్తి అమ్మితే? లేక పోతే వాళ్ళదొడ్లో వెలిబూడిదుంది. దాంతో టూత్ పవుడరు చెయ్యొచ్చు. ఏడిసినట్టే వుంది. ఒక్కమార్గంకూడా సుగమంగా లేదు. ఆగండి! ఆ! బలే వుపాయం. ఎవడింటికన్నా కన్నం వేస్తే? బాబోయి, వాచీకి వొక దణ్ణం. ఎముకల్లోకి సున్నం లేకుండా విరగతంతారుగద! మరెట్లాగయ్యా చచ్చేది? ఈ వచ్చేవా డెవడో రెండు నెల్ల క్రింద వచ్చేడనకూడదూ? అప్పటి కతను కష్టపడి అయిదొందల రూపాయలు కూడ బెట్టాడు. వెంటనే అందులో సగం అతని భార్యామణిగారి చేతి గాజులుగాను, సగం అతని ఏణ్ణర్థం కుమారుని మామిడి పిందెల మొలత్రాడుగాను మారిపోయింది. ఆపళంగా ఆవిడ ఆ కొడుకు నెత్తుకుని పుట్టింటికి పోయింది. పుట్టిల్లంటే జ్ఞాపక మొచ్చింది. వస్తూ వస్తూ ఆవిడగారు కాస్త తీసుకొచ్చి నట్టుంది. మొన్న యెందుకో ఆవిడ పరోక్షంలో పెట్టి తీసేటప్పటికి పదిహేను పది రూపాయల నోట్లు జిగేలుమంటూ దర్శన మిచ్చాయి. కాని, వొక్కటే చిక్కు. అన్నీ వుండి అల్లుడి నోట్లో శని అన్నట్టు ఆవిడ దగ్గరనుంచి డబ్బూడిపడాలంటే వెయ్యేండ్లు తల్లక్రిందుగా తపస్సు చెయ్యాలి.

మరెట్లా యింక? ఆలోచించాడు. తలకాయ తిరిగి నోట్లోకొచ్చి పడేదాకా ఆలోచించాడు. చివరికి మెరుపులాంటి ఆలోచన తట్టింది. ఆహా!...ఓహో!...ఏం ఆలోచన! చాణక్యుడికైనా యిల్లాంటి ఐడియా తట్టి వుండదు. అసలు అతనుమాత్రం తన మెదడుకు యింత పదునుందని యెప్పుడయినా అనుకున్నాడా? ఇదేమిటి! తను యింకా యిలా ఆలోచిస్తూనే కూర్చున్నాడు? పుణ్య కాలం కాస్తా గడిచిపోయిందంటే ఆ వాచీ కాస్తా మరొకడి చెయ్యి అలంకరించి కూర్చుంటుంది. వెంటనే దారి తప్పించి సత్యన్నారాయణ యింటికి పరిగెత్తాడు.

"అరే సత్యం! ఎలాగయినా రక్షించాలిరా".

ఇది ఆపద్బాంధవుడు మురళీ కృష్ణుడి ప్రార్థన.

"నీకేం భయంలేదు! నేనున్నాను!"

ఇది సత్యనారాయణస్వామిఅభయహస్తం.

"అసలు సంగతిసందర్భ మడక్కుండా నీకేం భయంలేదు నేనున్నాను అంటావు. నీ బొంద నాకెందుకురా భయం?"

"అయితే మరి సంగతిసందర్భాలు వివరించు."

దాంతో, వున్న పరిస్థితులు, తన పథకం అందులో అతగాడి విధి అరటిపండొలిచి చేత పెట్టినట్టు వివరించి చెప్పాడు.

"ఒరే! వెధవ వాచీకోసం అట్లా చేయటం యేం బావుందిరా?"

"మరెట్లారా చచ్చేది!"

"సరేలే! అట్లాగే కానియ్యి."

మురళీకృష్ణుడికి విమానం ఎక్కినంత సరదా వేసింది.

ఆ మూడోనాడు తను వాచీపెట్టుకొని ఆఫీసు కెడుతుంటే దారిలో యెవరో టైమ్ అడగటాన్ని, దానికి తను "పదిన్నర" అని చెప్పడాన్ని వూహించుకుంటూ యింటికి చేరుకున్నాడు.

* * *

ఆంజనేయులస్వామి దయవల్ల వేసిన పథకం యింతవరకు సవ్యంగానే నడిచింది.

ఆ సాయంత్రం ఆఫీసునుంచి యింటికి వస్తూనే అలవాటుప్రకారం "బాబూ" అని కేక పెట్టాడు. బాబు యింట్లో లేడని తనకు తెలుసు. ఇంతకుముందర తనే గా బాబుని





**అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్ పౌడరు & స్నో**

గగనకుసుమమువంటి ఈ అపూర్వ సౌందర్యోపకరణములు విజయా కెమికల్సు వారి సుదీర్ఘ పరిశోధనా ఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్సువల్ల పరిమళ ద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటి ఉపయోగమువల్ల సౌందర్యమును, ముఖ వర్చస్సును యినుమడింపచేయును ఉపయోగించిన అతి శీఘ్రకాలములోనే వీటి గుణమును మీరు గమనించగలరు. నేడే ఉపయోగింపుడు.

**విజయా కెమికల్స్, మద్రాసు-7.**

...కెళ్ళి సత్యం వాళ్ళింట్లో దిగబెట్టింది.

...ఘుతే ఆ సంగతి సుశీలకు తెలీదు. ఈపాటికి ...బాబు వాళ్ళింట్లో పిల్లలతో చక్కగా ఆడు ...ంటూవుంటాడు.

...సరాసరి వంటింట్లో కెళ్ళాడు.

"సుశీలా! బాబు ఏడీ?"

"అదేమిటండి! మీతో రాలేదూ? ...ందాక వీధిలోకొచ్చి చూసి లేకపోతే ...మీరు తీసికెళ్లారేమో అనుకొన్నా. అయితే ...మరెక్కడి కెళ్లాడు? వుండండి. పక్క వాళ్లింట్లో చూసివస్తా."

పక్కవాళ్లింటికి, ఆ చుట్టుపక్కల వాళ్ళిళ్ళకి రాలేదన్న సంగతి తొందరగానే తెలిసింది.

"ఏమండీ! యెవరింటికీ రాలేదుట."

"అయినా వాణ్ణి వరండాలో వదిలేసి వంటింట్లో నువ్వేం చేస్తున్నావు!" ఎంతో కోపంతో అడిగాడు.

"అప్పుడు మీరిక్కడే వున్నారు కదండీ!"

"ఆ! ఇదంతా నేను చూస్తూ వూర్కున్నానా యేమిటి?"

"అవుతే యెక్కడికి కెళతాడండీ? వరండాలో ఆడుకుంటుంటే యెవరైనా ఎత్తుకు పోయారేమో! మామిడిపిందెల మొలతాడు కూడా వుంది. పోనీ, తొందరగా స్టేషను కెళ్ళి రిపోర్టివ్వండి."

"ఆ! పోలీసులవల్ల యేమవుతుందే!"

"మరెల్లాగండీ!" అప్పుడే కళ్లల్లోంచి నీళ్లొస్తున్నాయి.

"పత్రికలో ప్రకటనయిస్తే సరి."

"మరదయినా తొందరగానే చేయండీ."

"ఆ [illegible] తీసికొచ్చిన తండ్రెవరో, ...ండి కేదయినా బహుమాన మివ్వాలి."

"సరే ఇద్దాం! తొందరగా పోయిరండీ"

"మరి డబ్బేది?"

"నాదగ్గరుంది. మొన్న వస్తూ వస్తూ మా ...న్నదగ్గర తెచ్చాను. తొందరగా వెళ్ళ ...ండి."

మురళీకృష్ణుడు ఆదరా బాదరా ఆఘ మేఘాలమీద పరిగెత్తాడు.

* * *

మరునాడు సాయంకాలం అయిదు గంట ...కి యెవరో మహానుభావుడు పాపం చిట్టి ...బాబుని వెతికి తీసుకువచ్చి మామిడిపిందెల మొలతాడుతో సహా అప్పజెప్పాడు.

...ణ్ణి అమాంతం లాక్కుని ముద్దులవర్షం కురిపించింది సుశీల. ఆవిడ కళ్లనుంచి ఆనంద బాష్పాలు రాలాయి. ఆ పరిస్థితిలో ఆవిడకి పదంద రూపాయలు లెక్కలోకి రాలా, బాబు దొరికినట్లు మురళీకృష్ణుడికి కబురెళ్ళింది.

* * *

ఆరాత్రి ఆఫీసునుంచి మురళీకృష్ణ యింటికి వచ్చి చొక్కా వంకెకి తగిలిస్తుంటే, అతగాడి చేతనున్న వాచీ కొట్టొచ్చినట్టు కనబడింది సుశీలకు.

"ఏమండీ! ఎవరిదండీ ఆ వాచి?"

"నాదే!"

"మీకు వాచీ యెక్కడిదండీ?"

"కొన్నాను."

"ఎప్పుడు?"

"సాయంత్రం." "బాబూ యిలా రా నాన్నా."

బాబు వొక్క గంతులో తండ్రి చేతుల్లో కెళ్లాడు.

"నిన్న సాయంకాలం నువ్వూ నేను కలిసి అమ్మను తీసికెళ్ళకుండా వొకచోటి కెళ్ళాము కదురా!"

సుశీలకంతా అర్థమయింది. ఆమెకొక్కసారిగా కోపమొచ్చింది. దాంతోపాటు ఆపుకోలేనంత నవ్వూ వచ్చింది. ఆ నవ్వులో మురళీకృష్ణుడిపట్ల హృదయపూర్వకమైన జాలి వుంది.

ఆమె అతని వాచీ పెట్టుకున్న చేయి తన చేతిలోకి తీసుకుంది, "బలేవారండీ మీరు!" అంటూ.

★


